# జనవరి - 2014

# రాశిఫలాలు

## ధనుస్సు

**మొదటి వారం :** ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉంటుంది. వ్యవహారాలలో తొందరపాటు వద్దు. ప్రత్యర్థులు సమస్యలను సృష్టించినా అధిగమిస్తారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. బంధువులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి. క్రయవిక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు. శ్వేతార్క గణపతిని నిత్యం సిద్ధగంధంతో పూజించడం చెప్పదగినది. మీ మనోభావాలను వ్యక్త పరచకుండా ఎదుటివారు చెప్పేది ఆసాంతం వినండి. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణచూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**రెండవ వారం :** ఆదాయ, వ్యయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. ఇలా చేయి, అలా చేయి అని ఉచిత సలహాలిచ్చే వారు ఎక్కువవుతారు. రావలసిన బిల్స్, క్లైమ్స్ కొంత జాప్యం మీద చేతికంది వస్తాయి. అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలనే దృఢ సంకల్పంతో మీరు అడుగులు ముందుకు వేస్తారు. అయితే ఓర్పు, సహనాలుకలిగి ఉండటం చెప్పదగినది. పెట్టుబడుల విషయంలో జాగ్రత్తలు అవసరం. తొందరపాటు తనం, దుడుకుతనం చోటు చేసుకుంటాయి. ఇతరులకు మాట ఇచ్చేముందు మీ పరిధులను పరిగణలోనికి తీసుకోండి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి

**మూడవ వారం :** స్వయం కృతాపరాధాలు చోటు చేసుకుంటాయి. అటు వృత్తి, ఉద్యోగాల విషయంలో గానీ, ఇటు కుటుంబ వ్యవహారాలలో గానీ శారీరకంగా, మానసికంగా శ్రమిస్తారు. వత్తిడికి లోనవుతారు. అనతికాలంలో ప్రారంభించబోయే వ్యాపారాల నిమిత్తం, నిర్వహించవలసిన శుభకార్యాల నిమిత్తం కావలసిన వనరులను సమకూర్చుకోగలుగుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బంధువర్గంతో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా చెప్పుకోదగిన ఇబ్బందులేర్పడవు. మిత్ర వర్గంలోనికి కొత్తవారికి చోటు కల్పించకండి.నిత్యం నాగసింధూరం ధరించడం చెప్పదగినది.

**నాలుగవ వారం :** ఈ వారం ఎంతగానో శ్రమించి వ్యయప్రయాసలకోర్చి ఓ కార్యక్రమాన్ని పూర్తి చేయగలుగుతారు. ధనం అధికంగా ఖర్చు అవుతుంది.ఈ రాశి విద్యార్థినీ, విద్యార్థులు మరింత శ్రద్ధను కనబరచవలసి ఉంటుంది. నిత్యం సరస్వతీ తిలకం ధరించడం వీరికి చెప్పదగినది. నిర్మాణ సంబంధమైన విషయాలు, స్పెక్యులేషన్‌కు సంబంధమైన విషయాలలో ఆచి,తూచి వ్యవహరించండి. కుటుంబ సమస్యలపైన దృష్టిని సారిస్తారు. సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటారు. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణచూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# ఫిబ్రవరి - 2014
# రాశిఫలాలు
# ధనుస్సు

**మొదటి వారం :** నూతన విద్య,ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. భూముల విషయంలో నూతన అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఋణాలు తీరుస్తారు. కొన్ని అవకాశాలు అప్రయత్నంగా లాభిస్తాయి. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వివాదాస్పదమైన అంశాలలో తలదూర్చకండి. అనుకూల వాతా వరణం కొత్త ఆశలకు దారితీస్తుంది. అధికారులు, సహోద్యోగులతో సామరస్యంగా మెలగి లాభపడతారు. సంఘసేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**రెండవ వారం :** సంఘంలో ఓ ప్రత్యేక గౌరవం పొందుతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. కొత్త పెట్టుబడులకు అనుకూల సమయం. కోర్టుకేసులు పరిష్కారమవు తాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతారు. రాజకీయ, కళారంగాలోని వారికి ప్రభుత్వం నుండి ఆహ్వానాలు అందుతాయి. గృహం కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. శుభకార్యాలలో బంధుమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి. దీర్ఘాలోచనలు కొనసాగుతాయి. నిత్యం నాగసింధూరం ధరించడం చెప్పదగిన సూచన.

**మూడవ వారం :** భూముల విషయంలో ఏర్పడిన వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. ఆరోగ్యం వాహనాల విషయంలో మెలకువ అవసరం. సంతాన విద్యా, విషయంలో నూతన బాధ్యతలు చేపడతారు. సోదరి, సోదరులతో విభేదాలు తలెత్తుతాయి. చిన్ననాటి మిత్రుల ద్వారా కీలక సమాచారం తెలుసుకుంటారు. వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. స్వల్పకాల పరిచితుల వలన అధికంగా లాభపడతారు. ఇంటి యందు, వ్యాపార కేంద్రమందు అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి.

**నాలుగవ వారం :** వ్యతిరేక వాతావరణంలో అనుకూల ఫలితాలు సాధించడానికి విశేషంగా కృషి చేస్తారు. నష్టం రావలసిన చోట నష్టం రాదు. కొద్దిపాటి మానసిక ఆందోళనకు గురి అయినా, ఆచరణలో చెడు ఫలితాలను అందుకోరు. విదేశాలలోని మీ బంధుమిత్ర వర్గ సహాయ సహకారాలను అందుకుంటారు. ముఖ్యమైన జఠిలమైన సమస్యలు పరిష్కారమవుతాయి. స్పెక్యులేషన్ మధ్యస్తంగా ఉంటుంది. మీ మీద నమ్మకమును, గుడ్‌విల్‌ను ఋజువు చేసుకుంటారు. ముఖ్యమైన ప్రయాణాలు తత్సంబంధిత యత్నాలు కొంత ఆలస్యముగా సానుకూల పడతాయి. నిత్యం అష్టమూలికాతైలంతో దీపారాధన చేయండి. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణచూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# మార్చి - 2014
# రాశిఫలాలు
## <u>ధనుస్సు</u>

**మొదటి వారం :** తనఖాలో ఉంచిన డాక్యుమెంట్స్‌ను విడుదల చేసుకుంటారు. ఇతరులకు సైతం సహాయ సహకారాలు అందించగలుగుతారు. వృత్తి ఉద్యోగ వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు. వీసా,పాస్‌పోర్ట్ అంశాలు కలిసి వస్తాయి. రాజకీయ విభేదములకు ఆస్కారమున్నది జాగ్రత్త వహించండి. స్వంత విషయములలో ఇతరుల జోక్యమును రానీయకండి. పంచాయి తీలు మధ్యవర్తిత్వములు చోటు చేసుకుంటాయి. ఏది లాభించే అంశమో! ఏది నష్టపరిచే అంశమో! తెలివిగా తెలుసుకొని తదనుగుణంగా మసలుకుంటారు. సంఘంలో గౌరవ ప్రతిష్టలు పెంపొందుతాయి.

**రెండవ వారం:** నిర్మాణాత్మకమైన నిర్ణయాలను అమలు చేయుటకు తగిన వ్యక్తులు కలుస్తారు. బరువైన కొన్ని బాధ్యతలను దించుకుంటారు. వెనువెంటనే కాకపోయినా మీ నిజాయితీ శ్రమ గుర్తింపుకు వస్తాయి. ఉద్యోగములో స్థానము పదిలముగా ఉంటుంది. వ్యాపారపరముగా చెప్పుకోదగిన లాభాలు రాకపోయినా నష్టాలు ఉండవు. ఆర్థిక సర్దుబాటులలో మీ వ్యూహాలు ఫలిస్తాయి. ప్రజాసంబంధాలు మెరుగ్గా ఉంటాయి. మిత్రులతో కలిసి ఆనందంగా కాలం గడుపుతారు. జీవిత భాగస్వామి సహాయసహకారాలు అందు కుంటారు. నిత్యం శ్రీవేంకటేశ్వర స్వామి వారిని సిద్ధగంధంతో పూజించండి.

**మూడవ వారం :** మీ శక్తి సామర్థ్యములు ప్రతిభ, ఆకస్మికముగా కొంత మందికి గుర్తుకు వస్తాయి. మంచి అవకాశములను గురించి గతములో చేసిన ప్రయత్నములు ఇప్పుడు అక్కరకు వస్తాయి. వృత్తి, ఉద్యోగ వ్యాపారముల స్థితి చెప్పుకో తగిన స్థాయిలో మెరుగవుతుంది. కోర్టు వ్యవహారములు రాజకీయ వ్యవహారము లకు అను కూలము. గృహనిర్మాణ సంబంధమైన విషయములు స్వల్ప మార్పులకు చోటు చేసుకుంటాయి. కుటుంబములోని వారి ఆరోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధ కనబరచ వలసి ఉంటుంది. ఏదేని ఒక విషయాన్ని అమలు పరిచేముందు పూర్వాపరాలను పూర్తిగా తెలుసుకుని రంగంలోకి దిగండి.

**నాలుగవ వారం :** బంధు,మిత్రులతో చర్చిస్తారు. అభివృద్ధి కార్యక్రమములు ఆచరణలోనికి వస్తాయి. స్పెక్యులేషన్ వైపుకు మొగ్గు చూపే కన్నా స్థిరాస్తుల కొనుగోళ్ళ పైన పెట్టుబడిని మదుపును చేయుట మంచిది. ప్రయాణములు చర్చలు లాభిస్తాయి. దైవ కార్యములను శుభకార్యములను నిర్విఘ్నముగా పూర్తి చేస్తారు. ఆధునిక సాంప్రదాయ పద్ధతులను వ్యతిరేకిస్తారు. సనాతన సాంప్రదాయ విషయముల మీద ఆసక్తిని కనబరుస్తారు. దూరప్రాంతములలోని మీ వారికి సహాయములను చేయవలసి వస్తుంది. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి. ఋణాలను ఇవ్వకపోవడం ఉత్తమం.

# ఏప్రిల్ - 2014
# రాశిఫలాలు
# <u>ధనుస్సు</u>

**మొదటి వారం :** వాగ్దాన భంగము చేసిన వ్యక్తులకు వారి బాధ్యతను ఇచ్చిన మాటను గుర్తు చేస్తారు. అయినా ఫలితం ఉండదు. బ్యాంక్ లావాదేవీలలో తేడాలను, లోపములను పరిశీలించి మౌనంగా తగు చర్యలు తీసుకుంటారు. వివాదాస్పద అంశాలకు దూరంగా ఉండటం మంచిది. నిలిపివేసిన విద్యా, కళా సంబంధమైన వాటిని పునఃప్రారంభించే సూచనలు ఉన్నాయి. కార్యాలయంలో పరిస్థితులు మీకు అనుకూలంగా ఉంటాయి. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మి అమ్మవారిని పూజించండి. పరపతిని పెంచుకోవడానికి గాను మీరు చేసే యత్నాలు నామమాత్రంగా ఫలిస్తాయి.

**రెండవ వారం :** ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. దూర ప్రాంత ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఋణాలు చాలా వరకు తీరుస్తారు. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుతాయి. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. భూవివాదాలు కోర్టు,కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ఆత్మ విశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగి పనులు పూర్తి చేస్తారు. ప్రజా సంబంధాలను మరింతగా విస్తృత పరచుకోవడానికి గాను ప్రయత్నాలను ముమ్మరం చేస్తారు. ప్రకటనలు లాభిస్తాయి. నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో స్నానమాచరించండి.

**మూడవ వారం :** వైవిధ్యభరితమైన వాతావరణంలో కాలాన్ని గడుపుతారు. శాశ్వత ప్రయోజనాలను చేకూర్చే అధికార పత్రాల మీద సంతకాలు జరుగుతాయి. దీర్ఘకాలిక వేధింపుల నుండి విముక్తిని పొందడానికి సరికొత్త మార్గాలు లభిస్తాయి. అంతర్గతమైన పద్దులను, లెక్కలను పరిశీలించుకుంటారు. వాటిలోని లోటుపాట్లను గ్రహించగలుగుతారు. రాజకీయ రంగంలోని వారితో స్నేహాలను గ్రహస్థితి సూచిస్తోంది. సంభాషణలలో జాగ్రత్తలు పాటించకపోతే ఈ వారం ఘర్షణలు చోటు చేసుకునే సూచనలున్నాయి. విద్యార్థులు మరింత శ్రద్ధను కనబరచ వలసి ఉంటుంది. నిత్యం సరస్వతీ తిలకం ధరించండం చెప్పదగినది.

**నాలుగవ వారం :** ఆర్థిక వ్యవహారాలలో కొంత పురోగతి ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడ తారు.అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి. కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు. నిర్మొహమాటంగా మాట్లాడి కొందరి వ్యక్తులను దూరం చేసుకుంటారు.బంధువర్గం నుండి కొంత సహాయం అందుతుంది. నూతన రచనా వ్యాసంగంపట్ల అభిరుచి కనపరుస్తారు. నిత్యం గృహంలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. కొనుగోళ్ళు, అమ్మకాలు లిఖిత పూర్వక వ్యవహారాలలో తగు జాగ్రత్తలను పాటించడం చెప్పదగినది.

# మే - 2014

# రాశిఫలాలు

## <u>ధనుస్సు</u>

**మొదటి వారం :** ప్రజాకర్షణతో ముడిపడిన వ్యవహారాలు సానుకూల పడతాయి. పట్టుదలను అధికంగా కలిగి ఉంటారు. అవగాహనా లోపం వలన ఓ సందర్భంలో ఇబ్బంది పడతారు. వృత్తి, ఉద్యోగాల పరంగా చెప్పుకోదగిన మార్పులేవీ చోటు చేసుకోవు. వ్యాపారస్తులు జాగరూకతతో మెలగవలసి ఉంటుంది. గృహావసరాల ఖర్చులు అధికంగా ఉంటాయి. విహార యాత్రలు చేస్తారు. పుస్తక పఠనం పట్ల ఆసక్తిని కనబరుస్తారు. ఆశావహ దృక్పధాన్ని కనబరుస్తారు. ఎక్కువగా ఊహాలోకాలలో విహరిస్తారు. ఉపకరిస్తాయని భావించిన అంశాలను సానుకూల పరచుకోవడానికి గాను మీరు చేసే యత్నాలు వారాంతంలో ఫలిస్తాయి.

**రెండవ వారం :** దూరపు బంధువుల నుంచి అందిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది. ఆరోగ్యసమస్యలు ఏర్పడినా అధిగమిస్తారు. ఈవారం నిష్కారణమైన నిరాశ, నిస్పృహల మధ్యకాలం వెళ్ళదీస్తారు. జీవిత భాగస్వామి సలహాతో కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులతో స్వల్ప అభిప్రాయభేదాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. జాగ్రత్త వహించండి. అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగిన సూచన. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. ఆరోగ్య విషయంలో మెలకువ అవసరం. తియ్యని మాటలతో మోసగించే వ్యక్తులు తారసపడతారు. అప్రమత్తతతో ఉండండి.

**మూడవ వారం :** అనుకున్నదే తడువుగా పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. గృహం కొనుగోలు ఆలోచనలు కలిసి వస్తాయి. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన సమాచారం సంతోషం కలిగిస్తుంది. తెల్లజిల్లేడు వత్తులు అష్టమూలికా తైలంతో కలిపి దీపారాధన చేయటం చెప్పదగినది. నిలకడలేని ఆర్థికపరిస్థితి కొంత ఇబ్బంది కలిగిస్తుంది. దైవబలాన్ని ఎక్కువగా నమ్ముతారు. అంతంత మాత్రంగా ఉన్న సంబంధాలను నిలుపుకోవడానికి గాను చేసే యత్నాలు ఫలిస్తాయి. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణచూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరానికి ఏదో విధంగా డబ్బు అందుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.దూర ప్రాంత యత్నాలు సానుకూల పడతాయి.ఆరావళి కుంకుమతో లక్ష్మీదేవిని పూజించుటం చెప్పదగినది. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు. తనఖాలు విడిపిస్తారు. వినూత్నరీతిలో రాజీయత్నాలు చేసి కొన్ని అంశాలను అనుకూలంగా మార్చుకుంటారు. వివాహాది శుభాకార్యాలు సానుకూల పడతాయి. మీకు నచ్చిన ఒక వ్యక్తిని ఆదర్శంగా తీసుకుని అదే బాటలో పయనించాలని నిశ్చయించుకుంటారు. ప్రయత్నాలను ప్రారంభిస్తారు.

# జూన్ - 2014

# రాశిఫలాలు

# <u>ధనుస్సు</u>

**మొదటి వారం:** ఆర్థిక లావాదేవీలు ఆశాజనకంగా ఉంటాయి. కొత్త కార్యక్రమాలకుక శ్రీకారం చుడతారు. సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. కుటుంబంలో ఏర్పడిన చికాకులు తొలగుతాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు రాగలవు. రాజకీయ కళారంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు. ఆకస్మిక ధనలాభం. ప్రయత్నాలు ఫలిస్తాయి. భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. కోపతాపాలకు దూరంగా ఉండండి. నూతన వస్తు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.  నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో స్నానమాచరించండి.

**రెండవ వారం :** ప్రయాణాల విషయమై తొందరపాటు వద్దు. స్థిరాస్తుల కొనుగోలు అమ్మకం చర్చలు పరోగమనంలో ఉంటాయి. అనుమానంగా ఉన్న వ్యవహారాలలో  సందేహాలు మరింత బలపడతాయి. వృత్తి, ఉద్యోగాలలో వెసలుబాటు తెచ్చికొని ఎంతోకొంత సమయాన్ని కేటాయించి కుటుంబ సభ్యులతో కాలాన్ని ఆనందంగా గడపాలనుకుంటారు. కొద్దిపాటి పెట్టుబడులతో అధిక లాభాలను తెచ్చే స్వల్ప కాలిక వ్యాపారాలపైన దృష్టిని సారిస్తారు. మీ భావాలను ఉద్దేశాలను అర్థం చేసుకోగల ఆత్మీయవర్గం అందుబాటులో ఉంటారు. నిత్యం ఇష్టదేవతాసన్నిధిలో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి.

**మూడవ వారం :** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. శత్రు వర్గం సృష్టించే సమస్యలు సైతం అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు. నిత్యం అష్టగణపతి పీఠాన్ని పూజించండి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు ఉంటాయి. కుటుంబ సభ్యులతో విందు, వినోదాలలో పాల్గొంటారు. షేర్లు భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. సోదరుల నుండి సహాయం పొందుతారు. గతంలో కొనుగోలు చేసిన కమర్షియల్ భూములను అమ్మకానికి పెడతారు.

**నాలుగవ వారం :** ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. సభలు, సమావేశా లలో చురుకుగా పాల్గొంటారు. సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూ లలో విజయం సాధిస్తారు. నూతన వస్తులాభాలు పొందుతారు.  కాంట్రాక్టులు లాభిస్తాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్దిని పొందుతారు. పరిచయాలు విస్తరిస్తాయి.  దుష్ప్రచారాలను సమర్ధవంతంగా ఎదుర్కొంటారు. వైజ్ఞానికి విషయాలపట్ల ఆసక్తిని కనబరుస్తారు. సంతానాన్ని క్రమశిక్షణలో ఉంచడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. నిత్యం సర్పదోషనివారణాచూర్ణంతో స్నానమాచరించండి.

# జూలై - 2014
# రాశిఫలాలు
# <u>ధనుస్సు</u>

**మొదటి వారం :** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి. నూతన పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన. ఎదురు చూస్తున్న అవకాశాలు లాభిస్తాయి. దూరప్రాంతాల నుండి అందిన సమాచారం సంతోషం కలిగిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. మిత్రుల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. సోదరుల నుండి ధన సహాయం పొందుతారు. నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో స్నానమాచరించండి.

**రెండవ వారం :** పెద్దస్థాయి కలిగిన వ్యక్తులు కూడా మీ నుండి సలహాలను,సూచనలను అందుకుంటారు. మీ మేధస్సు మీకు మాత్రం ఉపకరించదు. చిన్నచిన్న పనులకు కూడా అధికంగా శ్రమించవలసి ఉంటుంది. న్యాయపరమైన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోగలుగుతారు. చర్చలు, మధ్యవర్తిత్వాలు, రాజీయత్నాలు ఒకింత లాభిస్తాయి. కొంత అసంతృప్తిని కలిగి ఉంటారు. జీవితభాగస్వామితో ఏర్పడిన అభిప్రాయ భేదాలు తొలగిపోతాయి. గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకోవడానికి అవకాశాలు కలిసి వస్తాయి. నేర్పుగా అందిపుచ్చుకోండి. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పూజించండి.

**మూడవ వారం :** ఈ వారం ఇతరుల మీద ఆధారపడకుండా ప్రతి పనిని స్వయంగా పరిశీలించుకోవడం మంచిది. పరిష్కారం లేని సమస్యలను కాలానికి వదిలివేయడం వలన వత్తిడి నుండి బయటపడ తారు. ప్రయాణాలను సాధ్యమైనంత వరకు వాయిదా వేయడం ఉత్తమం. మిమ్మల్ని ఇరుకున పెట్టడానికి సాగించే ప్రయత్నాలు కొనసాగుతాయి. ఆంతరంగిక భయము, భ్రాంతి చోటు చేసుకుంటాయి. కుటుంబ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** ముఖ్య వ్యవహారాలు సనుకూల పడతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడి ఋణాలు తీరుస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఆస్తి, వివాదాలు ఓ కొలిక్కి వస్తాయి. సన్నిహితులకు మీ వంతు సహాయ, సహకారాలను అందిస్తారు. గృహం లేక వాహనం కొనుగోలు చేస్తారు. సోదరులు, మిత్రుల నుండి ఆశించిన విధంగా సహాయ సహకారాలను అందుకుంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మీ పేరు ప్రఖ్యాతలకు మచ్చరాకుండా వివాదాస్పద అంశాలను నేర్పుగా సర్దుబాటు చేసుకోవడానికి కావలసిన వ్యూహాలను అమలు పరుస్తారు. నిత్యం నాగసింధూరం ధరించండంచెప్పదగినది.

# ఆగస్టు - 2014

# రాశిఫలాలు

## <u>ధనుస్సు</u>

**మొదటి వారం :** పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్ధిక లావాదేవీల్లో ఒడిదుడుకులను ఎదుర్కొన వలసి వస్తుంది. చెల్లింపులకు వత్తిడి పెరుగుతుంది ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు చోటుచేసుకుంటాయి. రాజకీయ పారిశ్రామిక రంగాల వారికి కొంతలో కొంత మెరుగ్గా ఉంటుంది. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలను శ్రద్ధాభక్తులతో నిర్వహిస్తారు. నిత్యం మహాలక్ష్మీదేవిని ఆరావళి కుంకుమతో పూజించడం చెప్పదగినది.ప్రయాణాలు సానుకూల పడతాయి

**రెండవవారం:**పనులు అప్రయత్నంగా పూర్తి కాగలవు. పెట్టుబడులకు తగిన సహాయం లభి స్తుంది. శత్రువులు బలహీన పడతారు.ఆర్ధిక పరమైన లావాదేవీలు ఆశాజనకంగా ఉంటాయి. దీర్ఘ కాలిక ఋణాలు తీరతాయి. భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తాయి. ఉద్యోగాలలో చికాకులు తొలగు తాయి. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. విదేశీ పర్యటనలు. శుభకార్యాలను నిర్విఘ్నంగా పూర్తి చేస్తారు. తాత్కాలికంగా ఏర్పడే అవరోధాలను అవలీలగా అధిగమించగలుగుతారు. రహస్య సమాచారం వెలుగూ చూస్తుంది.ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. విందు, వినోదాలలో పాల్గొంటారు. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణచూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మూడవ వారం :** వివాదాస్పదమైన అంశాలను మీకు అనుకూలంగా మలచుకోవడానికి చేసే యత్నాలు నామమాత్రంగా ఫలిస్తాయి. నిజమైన శ్రేయస్సును మీకు చేకూర్చగలిగితే ఎవరన్నది తెలుసుకోగలుగుతారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన మార్పులేవీ చోటు చేసుకోవు. పెరుగుతున్న ధర వరలు ఆదాయ, వ్యయాలు మిమ్మల్ని ఆలోచింప చేస్తాయి. వత్తిడి అధికంగా ఉంటుంది. బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తారు. వాటి తాలూకా ప్రతిఫలాలను ఎంతమాత్రమూ అశించరు. మీ పరోక్షంలో జరుగుతున్న విషయాలను కూడా నిశితంగా వ్యవహరిస్తారు. నిత్యం నాగసింధూరం ధరించండి.

**నాలుగవ వారం :** చేపట్టిన పనులలో ఆటంకాలు తొలగుతాయి. సోదరులతో ఏర్పడిన భూ వివాదాలు పరిష్కారమవుతాయి. గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు చేస్తారు. ఎదురుచూడని అవకాశాలు లభిస్తాయి. బంధుమిత్రుల సలహాలను పరిగణలోనికి తీసుకోరు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. భూముల క్రయ, విక్రయాలలో నిదానం అవసరం. ఓ మంచిపని చేసి చెడ్డవారవుతారు. మానసికంగా, అసంతృప్తికి లోనవుతారు. ఇరువర్గాల మధ్య ఏర్పడిన విభేదాలను పరిష్కరించవలసిన గురుతర బాధ్యత మీపై పడుతుంది. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగినది.

# సెప్టెంబరు - 2014
# రాశిఫలాలు
## <u>ధనుస్సు</u>

**మొదటి వారం :** ఖర్చులను నిలువరించలేకపోతారు. అలసటకు లోనవుతారు. ప్రభుత్వ సంబంధమైన పనులు సానుకూల పడతాయి. ఆర్థిక సంస్థలను నడిపే వారు జాగరూకతతో మెలగవలసి ఉంటుంది. నూతన ఉద్యోగం లభించే సూచనలున్నాయి. గాడితప్పుతున్నాయని భావించిన అంశాలపైన దృష్టిని సారించి ఒకింత అనుకూల ఫలితాలను అందుకోగలుగుతారు. దేవాలయ సందర్శనం చేస్తారు. మీరు చేయాలి అనుకున్న కార్యక్రమాలను వెంటనే అమలు చేయడానికి కొన్ని ప్రతిబంధకాలు ఏర్పడతాయి. అయితే ఇందువలన కాలయాపనే తప్ప లాభనష్టాలు ఏర్పడవు. నిత్యంసర్వరక్షాచూర్ణంతోస్నానమాచరించండి

**రెండవ వారం :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండడం మంచిది. ముఖ్యమైన పనులలో సన్నిహితుల సహాయం అందుతుంది. వాహనాలు, ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. సోదరులు, మిత్రుల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆంతరంగిక చర్చలు జరిగే చోట కొత్తవారికి చోటు కల్పించకండి. ముఖ్యంగా ఆర్థిక విషయాలలో గోప్యతకు ప్రాధాన్యతనిస్తే లాభపడగలుగుతారు. ఏకపక్ష నిర్ణయాలు ఎంతమాత్రం లాభించవు. నిత్యం లక్ష్మీ తామర వత్తులతో దీపారాధన చేయండి.

**మూడవ వారం :** ఋణాలు తీరు ఊరట చెందుతారు. కుటుంబ సభ్యులతో ఏర్పడిన అభిప్రాయ భేదాలు సమసిపోయే విధంగాగ్రహస్థితి సూచిస్తోంది. తొందరపాటు తనం వద్దు. దూరప్రాంతాల నుండి అందిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. విద్య, రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా వుంటుంది. గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు ఫలించే సూచనలు ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.ఎంతచేసినా సంతృప్తి చెందని ఒక వర్గాన్ని దూరంగా ఉంచాలని కృత నిశ్చయానికి వస్తారు. నరఘోష అధికంగా ఉంటుంది. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి.

**నాలుగవ వారం :** ఆదాయ,వ్యయాలలో సమతుల్యత లభిస్తుంది. నూతన వస్తు,వస్త్రాలను కొనుగోలు చేస్తారు. శుభలేఖలను అందుకుంటారు. కారణంలేని చికాకులు చోటు చేసుకుంటాయి. నూతనమైన ఒప్పందాలు కలిసి వస్తాయి. పెద్దల సలహాలను పరిగణలోనికి తీసుకోవడం మంచిది. ఒకే సమయంలో అనేకమైన పనులు సానుకూల పరచుకోవలసి వస్తుంది. కార్యాలయంలో స్వల్పమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటారు. ఏపని ముందు చేయాలో! ఏపని తరువాత చేయాలో! తెలియక తికమక పడతారు. సాంప్రదాయ కార్యక్రమాలలో పాల్గొంటారు.నిత్యం ఆరావళి కుంకుమతో శ్రీ మహాలక్ష్మీదేవిని పూజించండి.

# అక్టోబరు - 2014
# రాశిఫలాలు
# <u>ధనుస్సు</u>

**మొదటి వారం :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఋణాలు తీరతాయి.కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.ముఖ్యమైన వ్యవహారాల లో విజయం సాధిస్తారు. సన్నిహితుల నుండి విలువైన  సమాచారం అందుతుంది. గృహం, వాహనాల కొనుగోలు చేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.ఎదురు చూడని అవకాశాలు లభిస్తాయి. కీలక నిర్ణయాలలో ఆచితూచి అడుగువేయండి. వృత్తి, వ్యాపారాల పరంగా లాభాలు పొందుతారు.సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి

**రెండవ వారం :** ముఖ్యమైన విషయాలలో ఆచితూచి ముందుకు సాగండి. వివాదాలకు దూరంగా వుండడం మంచిది.  సన్నిహితులతో ఉత్తరప్రత్యుత్తరాలు సాగిస్తారు. ఆరోగ్యం,  వాహనాల విషయంలో మెలకువ అవసరం నిత్యం  నాగసింధూరం, ధరించండి. భూ వివాదాల పరిష్కారమై లబ్ది పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. సంఘసేవా కార్యక్రమా లలో చురుకుగా పాల్గొంటారు. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. వ్యక్తిగత అలంకరణకు ప్రాముఖ్యతనిస్తారు. కొత్తకోణంలో తారసపడుతున్న పాతసమస్యలపైన దృష్టిని సారిస్తారు.

**మూడవ వారం :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. అష్టమూలికా తైలంలో తెల్లజిల్లేడు వత్తులనుంచి ప్రతిరోజు దీపారాధన చేయడం చెప్పదగినది.  సన్నిహితుల సహాయసహకారాలు లభిస్తాయి. సంగీత, సాహిత్యాలపై దృష్టి సారిస్తారు. బంధువుల నుండి ఆహ్వానాలను అందుకుంటారు. స్వల్ప ధన, వస్తు లాభ సూచన. ప్రయోజనాలను ఆశించి కొన్ని బాధ్యతలను స్వీకరిస్తారు. మీ పరిధులకు మించి శ్రమిస్తారు. తాత్కాలిక పరిచయాలు నూతన మిత్రత్వానికి దారి తీస్తాయి. ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంది.

**నాలుగవ వారం :** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. సాహసకార్యాలు చేస్తారు. సోదరుల, బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఋణాలు ఇవ్వడం, ఋణాలు తీసుకోవడం చెప్పదగినది. కుటుంబ, ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. ఊహించని అతిథుల రాక ఆనందం కలిగిస్తుంది. గృహం, వాహనాలను కొనుగోలు చేస్తారు. ఎదుటి వారి విషయాలలో జోక్యం మాత్రం వద్దు.  విదేశీయ వ్యవహారాలు మీ దృష్టిని ఆకర్షిస్తాయి. ప్రయాణాలు, రహస్య చర్చలు చోటు చేసుకుంటాయి. కుటుంబంలోని వృద్ధుల బరువు బాధ్యతల పట్ల అప్రమత్తతను కలిగి ఉంటారు.

# నవంబరు - 2014
# రాశిఫలాలు
## <u>ధనుస్సు</u>

**మొదటి వారం :** సన్నిహితులు, మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారమార్గాలు లభిస్తాయి.ముఖ్యమైన వ్యవహారాలలో ఆచితూచి అడుగువేయండి.ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వుంటుం ది. ఋణాలు తీరుస్తారు. బంధువుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. వాహనాలు, విలువైన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. వృత్తి,ఉద్యోగ వ్యాపారాల పరంగా కొత్త మార్పులు చోటు చేసుకుంటాయి. ఉపకరించే ఒక వర్గం అందుబాటులో లేని కారణం చేత వారాంతంలో ఇబ్బంది పడతారు.

**రెండవ వారం :** సందేహాస్పదంగా ఉన్న వ్యవహారాలను భగవంతునిమీద భారం వేసి వదిలి వేస్తారు. గతంలో ఒకరికిచ్చిన మాటను నిలుపుకోవడానికి సాయశక్తులా కృషి చేస్తారు. ఉమ్మడిగా తీసుకునే నిర్ణయాలకు మీరు బాధ్యత వహించవలసి వస్తుంది. ప్రచారంలో ఉన్న నిందలను పట్టించుకోరు. అద్భుతాలు జరిగి సమస్యల నుండి బయటపడగలిగితే బావుండునని భావిస్తారు. కుటుంబ పురోభివృద్ధిపైన దృష్టిని కేంద్రీకరిస్తారు. బంధువులతో అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. ఎద్దెమంటే, తెడ్డెమనిత వాదించేవారితో కలిసి కార్యక్రమాలను నిర్వహించవలసి వస్తుంది. నిత్యం నాగసింధూరం ధరించండి.

**మూడవ వారం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో కాస్త మెలకువ అవసరం. లక్ష్మీ తామర వత్తులు, అష్టమూలికా తైలంతో కలిపి ప్రతిరోజు దీపారాధన చేయడం చెప్పదగినది. బంధువులతో ఏర్పడిన వివాదాలకు తెరపడదు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి. వృత్తి,వ్యాపారాలలో లాభాలు పొందుతారు. వీసా పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూల పడతాయి. ఇరువర్గాలతో సఖ్యత దీర్ఘకాలికంగా మేలు చేకూర్చదని తెలిసినప్పటికీ ఇటువంటి వ్యవహారాలను కొనసాగిస్తారు.

**నాలుగవ వారం :** భూ వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. సన్నిహితుల నుండి విలువైన సమా చారం అందుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి వచ్చిన సమాచరాం అనందం కలిగిస్తుంది. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఉద్యోగులకు పదోన్నతులు, స్థాన మార్పులు వుంటాయి.

# డిసెంబరు - 2014

# రాశిఫలాలు

## ధనుస్సు

**_మొదటి వారం :** చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ముఖ్యమైన విషయాలలో నిర్ణయాలు తీసుకుంటారు. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఋణాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. షేర్లు, భూముల క్రయ,విక్రయాలలో లాభాలు పొందుతారు. నూతన విద్యలపై అసక్తి చూపుతారు. వాహన సౌఖ్యం ఏర్పడుతుంది. గృహాలంకరణకు, ఆరోగ్యానికి ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది.

**రెండవ వారం :** లావాదేవీలు మధ్యవర్తిత్వాలు,వివాదాలు మొదలగు వాటి యందు జాగ్రత్తలు వహించండి. మొహమాటాలకు తావివ్వకండి ష్యూరిటీలకు తలొగ్గకండి. సహోద్యోగులతో ఏర్పడిన అభిప్రాయ భేదాలు తొలగిపోతాయి. శుభవార్తలు వింటారు. భాగస్వామ్య వ్యాపారాలలో భాగస్వాముల పాత్ర నామమాత్రమ వుతుంది. కర్త,కర్మ,క్రియ అన్నీ మీరే అయి నడిపిస్తారు. రాజకీయపరమైన అంశాలు అమితంగా ఆకర్షిస్తాయి. మీలోని మంచితనాన్ని పదిమందీ గుర్తించాలని ఆరాటపడతారు. అందుకు తగిన ప్రయత్నాలు చేస్తారు. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజించండి.

**మూడవ వారం :** మీ అనుకూల వర్గానికి సహాయం చేయడానికి గాను పరపతిని ఉపయోగిస్తారు. విలాస వంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. అయితే వస్తు భద్రతపట్ల తగు జాగ్రత్తలు అవసరం. ఇబ్బంది కరంగా పరిణమిస్తాయని మీరు భావించిన అంశాలను ఎంతమాత్రం పరిగణలోనికి తీసుకోకండి. నిర్మొహమాటంగా త్రోసిపుచ్చండి. దూరప్రాంతంలో ఉన్న మిత్రుల నుండి శుభవార్తలను అందుకుంటారు. వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ ఏర్పడవు. జీవితభాగస్వామితో భేదాభిప్రాయాలు చోటు చేసుకుంటాయి. నిత్యం ఎరుపు రంగు వత్తులతో దీపారాధన చేయండి.

**నాలుగవ వారం :** ఈ వారంలో అధికారులతో, సహోద్యోగులతో స్నేహభావంతో మెలుగుతారు. గతంలో మీరు చేసిన కృషి ఇప్పుడు అక్కరకు వస్తుంది. ఓర్పును కలిగి ఉండాలి. గ్రూపు రాజకీయాలకు తగినంత దూరంగా ఉండటం శ్రేయస్కరం.బాధ్యతలను నెరవేర్చు కోగలుగుతారు. ప్రచారంలో ఉన్న నిందలను ఎంతమాత్రం పరిగణలోనికి తీసుకోరు. ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఏవిషయంలో మీవైపు నుండి తప్పు ఉండకూడదని భావిస్తారు. తగిన విధంగానడుచుకుంటారు.